# వ్యవసాయ రంగానికి అధిక మొత్తంలో రుణాలు మంజూరి చేయాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట టౌన్ మార్చ్ 11(వుదయం ప్రతినిధి): ప్రాధాన్యత రంగాలైన అగ్రికల్చర్, ఎంఎస్ ఎం ఈ లకు త్వరితగతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డీ సీ సీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో కన్వీనర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వార్షిక ప్రణాళిక 2024-25 డిసెంబర్ తో ముగిసిన త్రైమాసానికి 1984.54 కోట్ల తో త్రైమాసిక వృద్ధి అని, వార్షిక ప్రణాళికలో 60.62 శాతం అలాగే ఎస్ ఎం ఈ సెగ్మెంట్ కు సంబంధించి 123.06 కోట్లతో 48.80 శాతం ప్రగతి అని తెలిపారు. ప్రాధాన్యత రంగానికి 1678.14 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో ఎస్ ఎల్ బి సి ఏజీఎం శ్రీహరి, ప్రకాష్, ఆర్.బి.ఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ డీ డీ ఎం షణ్ముఖ చారి, ఎస్ బి ఐ ఏజీఎం అనిల్ కుమార్ తో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పలు సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం నాబార్డు వారిచే పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ 2025-26 గాను 3,833.47 కోట్ల రుణ లక్ష్యంతో రూపొందించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ మొత్తం 2024-25 సంవత్సరం కంటే 25.23 శాతం అధికం కాగా, వ్యవ సాయ రంగానికి 3470.93 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ రంగానికి రూ.310.30 కోట్ల లక్ష్యాన్ని నిర్ధారించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యంగ్వార్, ట్రైని కలెక్టర్ గరిమా నరుల పాల్గొన్నారు

# అయిజలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి

**గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్ర రెడ్డి**



అలంపూర్ మార్చి 11 (వుదయం ప్రతినిధి) అయిజ మండల కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని మంగళవారం జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ కు అయిజ మండల బిజెపి అధ్యక్షులు గోపాలకృష్ణ అద్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికత ఉత్తమ యాజమాన్య పద్ధతుల అమలు, అన్నదాతలలో చైతన్యం కల్పించేందుకు ఉద్దేశించిన కృషి విజ్ఞాన కేంద్రలను అన్ని జిల్లాలకు విస్తరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోని 17 జిల్లాలలో కూడా కృషి విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయాలని సన్నాహకాలు జరుగుతున్నాయని, అదే నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో నూతన కెవికె ఏర్పాటు చేయనున్నారని భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ దృష్టికి వచ్చినదని అన్నారు. ఈ కృషి విజ్ఞాన కేంద్రం ను అయిజ మండల కేంద్రం సమీపంలో ప్రధాన రహదారిపై, నాగర్ దొడ్డి డ్యాం వెనుక భాగంలో, బింగి దొడ్డి శివారులో, అయిజ మండలంలో ఎక్కడైనా ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. జిల్లాలో అతిపెద్ద మండలం అయిజ పట్టణ సమీపంలో భారత్ మాల ప్రాజెక్టులోని సూరత్ టూ చెన్నై ఎక్స్ప్రెస్ హైవే ఉండటం వలన దానికి దగ్గరగా ఉండేటట్లు నిర్మిస్తే బాగుంటుందని తెలిపారు. మంత్రాలయం వనపర్తి హైవే మంజూరుకు సిద్ధంగా ఉండడం వలన రవాణా పరంగా అన్ని అనుకూలతలు ఉండడం, మంచి నాణ్యమైన భూమి, నీటి సదుపాయాలు కలిగి ఉండడం అనుకూలతలుగా చెప్పవచ్చు అన్నారు. జిల్లా అత్యున్నత అధికారిగా మీరు కూడా ఒక్కసారి పరిశీలన చేసి ఒక మంచి నిర్ణయం తీసుకొని అయిజ పట్టణ సమీపంలో కెవికె ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. అయిజ పట్టణంలో అగ్రికల్చర్ ఆఫీస్ తో కూడిన విశాలమైన నూతన వ్యవసాయ కార్యాలయం మంజూరు చేయాలని, ఏ డి ఏ ఆఫీస్ కూడా అయిజలో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎక్లాస్పూరం హమ్లెట్ భాగంలో ఉన్న దేవ బండ గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రజాక్, నరసింహులు, మాజీ అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, శివారెడ్డి, ఓ బి సి జిల్లా అధ్యక్షులు దేవదాస్, మండల అధ్యక్షులు నాగరాజు, శ్రీనివాసులు, ఐజా పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నరసింహులు, రామాంజనేయులు, దేవ బండ బూత్ అధ్యక్షులు రామకృష్ణ, వీరేష్, రాంబాబు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మరాఠ యోధుడు మహావీర్ శంభాజీ మహారాజ్ వర్ధంతి



అలంపూర్ మార్చి 11 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో మహావీర్ శంభాజీ మహారాజ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ "చత్రపతి శివాజీలా జీవించు - మహావీర్ శంబాజీలా మరణించు." ప్రాణాలు పోయినా పరమతాన్ని స్వీకరించనని, వీరమరణం పొందిన మహావీర్ శంబాజీ జీవిత గాధ నేటి తరానికి ఆదర్శమన్నారు. మరాఠా సామ్రాజ్యానికి రెండవ మహావీర్ శంబాజీ మహారాజు, ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసుడు. ఆయన రాజుగానే కాకుండా, యోధుడు, పండితుడు, రచయిత, ఆలోచనాపరుడు కూడా. అతను తన జీవితకాలంలో 120 యుద్ధాలు చేసి అన్నింటినీ గెలిచాడు. దక్షిణ భారతదేశంలో మొఘల్ దండ యాత్రలను ఆపడంలో శంభాజీ కీలక పాత్ర పోషించాడు. మహావీర్ శంభాజీ తన ధైర్య సాహసాలకు, పాండిత్యానికి ప్రసిద్ధి చెందారు. శంభాజీ 1657 మే 14న పురందర్ కోటలో జన్మించారు. శంభాజీ తల్లి, మహారాణి సాయిబాయి, శంభాజీ మహారాజ్‌ను అతని అమ్మమ్మ రాజమాత జీజాబాయి చూసుకునేది. శంభాజీ మహారాజ్ చాలా ధైర్యవంతుడు. అతను అనేక భాషలలో పండితుడు చాలా తెలివైన రాజకీయవేత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, నరసింహులు, మధు, లక్ష్మాచారి, రాఘవేంద్ర చారి, ప్రవీణ్, వీరేష్, గౌడ్, రఘు, పరశురాముడు, అంజి, శివాజీ, శంబాజీ వీర అభిమానులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

# పెద్దమ్మగడ్డలో హెల్త్ క్యాంప్.

**డాక్టర్ మల్యాల అరుణ్ కుమార్.**

**హెల్త్ క్యాంపును సందర్శించిన మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య.**

ఖానాపురం మార్చి 11 వుదయం ప్రతినిధి. మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలందరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరిదాపుకు రావని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ మల్యాల అరుణ్ కుమార్ మండల ప్రజలకు తెలిపారు. మండలంలోని పెద్దమ్మగడ్డ గ్రామంలోని హెల్త్ క్యాంపు నిర్వహించి గ్రామంలోని ప్రజలకు వివిధ రకాల టెస్టులను నిర్వహించినట్లు తెలిపారు. అలాగే హెల్త్ క్యాంపు నిర్వహిస్తుండగా మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య హెల్త్ క్యాంప్ ను సందర్శించి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రజలకు తెలుపుతూ వైద్యపరంగా ఏ విధమైన సలహా సూచనకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని వెంటనే ప్రజలు వైద్య సిబ్బందిని సంప్రదించాలని మండల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య,సబ్ యూనిట్ ఆఫీసర్ నంద అజయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన జంగం సంతోష్



జన్నారం,మార్చ్ 11(వుదయం విలేఖరి): జన్నారం మండలంలోని కలమడుగు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఆ గ్రామానికి చెందిన జంగం సంతోష్ ఉచితంగా అందజేశారు. మంగళవారం రోజున మధ్యాహ్నం ఆ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ రైటింగ్ ప్యాడ్,పెన్నులు, జామెట్రీ తదితర పరీక్ష పరికరాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాయాలని, కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి పరీక్షలలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పరికరాలు అందించిన



న్యాయవాదులు గొంది మురళి, సంధ్య, దంపతులు

మార్చ్ 11 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన ప్రముఖ న్యాయవాదులు గొంది మురళీ మోహన్ వారి సతీమణి సంధ్య రాణి పదవ తరగతి పరీక్షలకు కు హాజరు కాబోతున్న మందలపల్లి, ముష్టిబండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, కంబాక్స్, పెన్స్ బహుకరించడం జరిగింది . అదేవిధంగా వారికి పోటీ పరీక్షలపై అవగాహన కల్పించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులను దీవించడం జరిగింది , ఈ కార్యక్రమంలో న్యాయవాది గోళ్ల భవానీ కృష్ణ యాదవ్, మంథలపల్లి , ముష్టిబండ ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

# డోర్లి టూ ఓసి ని సందర్శించిన అధికారులు




బెల్లంపల్లి, మార్చి11 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి ఏరియాలో మూత పడిన డోర్లీ ఓసి టూ గనిని సందీప్ ఎస్ పరాంజ పే( ఓఎస్డి, కోల్ కంట్రోల్ ఆఫీస్ నాగ్ పూర్) డీవి సుబ్రమణ్యం (ఓఎస్డి కోల్ కంట్రోల్ ఆఫీస్ కొత్తగూడెం) లు మంగళవారం సందర్శించారు. మూత పడ్డ గనితో పాటు పరిసర ప్రాంతాల్లో చేపట్టిన పర్యావరణ పనులు పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న నీటి నిర్వహణ, మృత్తిక సంరక్షణ చర్యలు వాటి వివరాలను తెలుసుకున్నారు. రక్షణ కంచే లను చూశారు. అంతకుముందు జీఎం కార్యాలయంలో ఇంచార్జి జీఎం నరేందర్ అధికారులకు బెల్లంపల్లి ఏరియా వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా , శేఖర్ (డివై ఎస్ఎస్ ఓ) కార్పోరేట్ అదనపు మేనేజర్లు వి తిరుపతి,బాబ్జి, డోర్లి ఓసి టూ మేనేజర్ మహేష్, ఎన్విరాన్మెంట్ అధికారి హరీష్ , ఫారెస్ట్ అధికారి రమణా రెడ్డి, ఎస్టేట్ అధికారి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వన దుర్గా సన్నిధిలో పాపన్నపేట ప్రెస్ క్లబ్ బాధ్యతల స్వీకారం



మెదక్, ( 2025 మార్చ్ 11 వుదయం ప్రతినిధి : పాపన్నపేట ప్రెస్ నూతన కార్యవర్గం ఏడుపాయల వన దుర్గా మత సన్నిధిలో బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షులుగా బి. మోహన్ రాజ్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల భాస్కర్, కోషాధికరిగా సంగమేశ్వర్ తోపాటు కార్యవర్గం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా టీ యూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, రాష్ట్ర సోషల్ మీడియా సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, జర్నలిస్టుల సంక్షేమ కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, జిల్లా కార్యదర్శి సుమన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ బాధ్యులు సత్యనారాయణ, బాలకిషన్, శివ చరణ్, నాగరాజు, నర్సింలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మస్జిద్ ఇమామ్ హఫీజ్ లకు సన్మానం



నాగర్ కర్నూల్ మార్చి 11(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని మజీద్ లలో రంజాన్ మాసం సందర్భంగా హఫీజ్,ఇమామ్. మౌజన్ లను ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని బిన్ మహఫూజ్ మస్జిద్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో శాలువలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో వీధి సేవలు వెలకట్టలేనివి అని ఆయన అన్నారు. అనంతరం రంజాన్ మాసం సందర్భంగా ఒక్కపొద్దు ఉన్న వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు సాదిఖ్ పాషా నక్ష బంది, మహమ్మద్ ఇబ్రహీం నక్ష బంది, హఫీజ్ అలిమ్ మహమ్మద్ షాకీర్ పాషా, జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు ఫరీద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



పరకాల మార్చి 11(వుదయం ప్రతినిధి): గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో 15,16వ డివిజన్ మరియు గీసుగొండ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 1556మందికి 15 కోట్ల 57 లక్షల 78వేల 496 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 1173 మంది లబ్ధిదారులకు 3కోట్ల 68 లక్షల 61 వేల రూపాయలను,ఎల్ఓసి పథకం ద్వారా 69 మందికి 1 కోటి 33 లక్షల 91వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు. పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ , ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

# మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయాలి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని టి ఎమ్ హెచ్ పి ఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు ముజాహిద్ ఖాన్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కి వచ్చాక మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామని ప్రకటించడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మైనార్టీ మహిళలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారని అన్నారు దానిలో భాగంగానే మహాదేవపూర్ మండలంలోని బీద కుటుంబాలకు చెందిన ముస్లిం మైనార్టీ మహిళలు కుట్టు మిషన్లు వస్తే ఉపాధి అవకాశం కలుగుతుందని ఆశతో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు ప్రభుత్వం అందించే కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అప్పటినుండి కుట్టు మిషన్లు వస్తాయని ఆశతో మహిళలు ఎదురు చూస్తున్నారని కానీ ఇప్పటివరకు ప్రభుత్వం కుట్టు మిషన్లు పంపిణీ చేయడం లేదని ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం మహిళలకు ఇచ్చే కుట్టుమిషిన్లు అందించి వారికి జీవనాధారం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమలో జిల్లా ఉప అధ్యక్షుడు ఎండీ అమీన్, మండల ఉపఅధ్యక్షుడు అహ్మద్ ఖాన్. మండల కార్యదర్శి కోషాదికారి ఖమర్ పాషా.లు ఉన్నారు.

# ఎఫ్ ఎన్ కెనాల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మెదక్, ( 2025 మార్చ్ 11 వుదయం ప్రతినిధి : మంగళవారం పాపన్నపేట మండలం ఎల్లాపూర్ శానాయపల్లి పొడిచినపల్లి గ్రామాలలోని ఎఫ్ ఎన్ కెనాల్ ఆయకట్టు చివరి నీటిపారుదల వ్యవస్థను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా వరి పంటకు నీటి వనరులు , కెనాల్ కాలువలు,ఆయా ప్రాంతాలలో ప్రస్తుత యాసంగిలో రైతులు సాగు చేస్తున్న వరి క్షేత్రాలను పరిశీలించారు. బోరుబావుల కింద సాగవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. వ్యవసాయ అధికారులను, సంబంధిత రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు. మిగితా విస్తీర్ణంలో వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, ఎన్ని తడులు నీరు అవసరం అవుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఏ.ఈ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు రైతులు తదితరులు ఉన్నారు.

## ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో రోడ్డు పనులు ప్రారంభించిన

**వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్**



అలంపూర్ మార్చి 11 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రంలోని తనగల గ్రామంలో ఎఐసిసి కార్యదర్శి, మాజి ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ సహకారంతో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో రోడ్డు పనులను అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, ఆర్ డి ఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి, రాజోలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దస్తగిరి, తనగల మాజీ సర్పంచ్ వాణి దివాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. రోడ్డు పనులు నాణ్యతతో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండలం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణ కాంత్, లక్ష్మి పతి,గట్టన్న ఈరన్న, పంచాయితీ సెక్రెటరీ మహేష్, రత్న కుమార్, బోయ వెంకటేష్, మాందొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తిరుమల్, తెలుగు ఈరన్న, బోయ తిమ్మప్ప, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలాన్ని పర్యటించిన జిల్లా కలెక్టర్



రాయపర్తి మార్చి 11(వుదయం ప్రతినిధి):వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మికంగా జిల్లా అధికారులతోపాటుమండలంనిసందర్శించారు. మండలంలో ఏ గ్రామాలైన సాగు నీటి ఎద్దడి ఏమైనా ఉంటుందా పంటలకు నీటి ఎద్దడి పరిశీలన చేయడం జరిగింది.. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి , మండల అధికారులు కలిసి రాయపర్తి మండలంలో పర్యటించడం జరిగింది. నీటి పారుదల శాఖ అధికారులు కూడా కాలువ ద్వారా ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేదనేసి చూపించడం జరిగింది... అలాగే ఇబ్బంది ఉన్నచోట ఆ సంబంధిత రైతులు అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించాలని సూచించడం జరిగింది... దీని అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి రాయపర్తి రైతు వేదికలో మండలంలోని పురుగుమందుల డీలర్స్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. డీలర్లకు ఆన్లైన్లో పురుగు మందుల స్టాక్ వివరాలు ఏ విధంగా నమోదు చేయాలని ట్రైనింగ్ అనేది ఇవ్వడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి డీలర్స్ కు ఉద్దేశించి ప్రతి ఒక్క డీలరు సేల్ ఇన్ వాయిస్ మరియు స్టాక్ రిజిస్టర్లు ఇన్వాయిస్ లో అన్నీ కూడా సరిగ్గా మెయింటైన్ చేసుకోవాలని సూచించడం జరిగింది... అలాగే డీలర్స్ అందరు కూడా ఎటువంటి పెండింగ్ లేకుండా ఈ పాస్ మిషన్ లో కూడా స్టాక్ క్లియర్ చేయాలి. పెండింగ్ లేకుండా రైతులకు రసీదు ఇస్తూ, అన్ని కూడా రూల్స్ ప్రకారం,యాక్ట్ ప్రకారం నడుచుకోవాలని చెప్పడం జరిగింది... ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. అనురాధ , మండల వ్యవసాయ అధికారి , విస్తీర్ణ అధికారులు అలాగే మండలంలోని ఎరువుల డీలర్స్ పాలొనారు.

# చెరుకు రైతుల మహాధర్నా...

**ఇచ్చిన మాట ప్రకారం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి...**
**భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు...**
**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చిట్నేని రఘు**



కోరుట్ల మార్చి 11 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఆధ్వర్యంలో చెరుకు రైతుల మహాధర్నా నిర్వహించారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు లు పాల్గొని మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా చెరుకు రైతులకు ఉపాధి లేకుండా పోయిందని దానితోపాటు కొన్ని వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారని ఇప్పటికీ చుట్టుపక్కల రైతులు షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చక్కెర కర్మాగారం తెరిపించి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అధికార పార్టీ నేతలను రోడ్డుమీద తిరగనిచ్చే ప్రసక్తే లేదని హెచ్చరించారు ఈకార్యక్రమంలో బిజెపి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు రుద్ర శ్రీనివాస్ వడ్డేపల్లి శ్రీనివాస్ ఇలేటి నరేందర్ రెడ్డి సుఖేందర్ గౌడ్ గుంటుక సదాశివ్ డాక్టర్ తిరుపతి రెడ్డి కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఇట్యాల నవీన్ చట్లపల్లి సాగర్ మాదవేణి నరేష్ ఉరుముడ్ల చరణ్ ఒల్లోజి నగేష్ భారతీయ జనతా యువ మోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ తోట రాజేశం ఓం ప్రకాష్ ఉప్పులూటి రాఘవులు రాదారపు సత్యనారాయణ మిట్టపల్లి నారాయణ పంబాల అజయ్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ చత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు...

**చావా సినిమాను వీక్షించిన సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు...**
**సనాతన ధర్మ పరిషత్ జనసేన నాయకులకు ప్రత్యేక అభినందనలు...**



కోరుట్ల మార్చి 11 (వుదయం ప్రతినిధి) శ్రీ చత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా కోరుట్ల సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులు శంభాజీ మహారాజు కి నివాళులర్పించి లక్ష్మీ థియేటర్లో ఛావా సినిమాను వీక్షించడమైనది ఈ అవకాశం కల్పించిన సనాతన ధర్మ పరిషత్ జనసేన నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది అలాగే సరస్వతి శిశు మందిర్ స్కూలుకు పూర్వ వైభవం తీసుకొచ్చి విద్యార్థినీ విద్యార్థులకు దేశభక్తిని సనాతన ధర్మాన్ని ప్రతిరోజు వారికి అర్థమయ్యేలా చెబుతూ కార్పోరేట్ స్కూల్లకు దీటుగా సరస్వతీ శిశు మందిరాన్ని నడిపిస్తూ విద్యార్థినీ విద్యార్థులను దేశభక్తులుగా ధర్మ భక్తులుగా తీర్చిదిద్దుతున్న సరస్వతీ శిశు మందిర్ స్కూల్ యాజమాన్యానికి సనాతన ధర్మ పరిషత్ జనసేన నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈకార్యక్రమంలో సమితి సభ్యులు వడ్లకొండ రాజ గంగారం చెట్పల్లి శంకర్ ముదిగొండ రాజేశం ప్రబంధకారిణి సభ్యులు వనపర్తి చంద్రమోహన్ కొండబత్తిని అమర్నాథ్ పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు యెన్నం కిషోర్ వారి మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే ను తప్పనిసరిగా నిర్వహించాలి

**ప్రతి మూడు నెలలకోసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి**
**సివిల్ రైట్స్ డే లను మొక్కుబడిగా కాకుండా గ్రామం మధ్యలో నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**
**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**





నల్గొండ మార్చి 11(వుదయం ప్రతినిధి): షెడ్యూల్డ్ కులాలు, తెగల వారిపై దాడుల నివారణ, అంటరానితనం పై అవగాహన కు గ్రామాలలో ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే ను తప్పనిసరిగా నిర్వహించాలని, అలాగే ప్రతి మూడు నెలలకోసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకతి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ లు మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో షెడ్యూల్ కులాలు, తెగల వారిపై దాడులకు సంబంధించిన కేసులు, భూములకు సంబంధించిన సమస్యల పై సమీక్ష నిర్వహించారు. అంతేకాక షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి సంబంధించిన సమస్యలపై ఆయా సంఘాల ప్రతినిధులు తెలిపిన వివరాలను సావధానంగా విన్నారు. దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఎస్సీ, ఎస్టీల భూములకు సంబంధించి (9) కేసులు పెండింగ్ లో ఉన్నాయని, ఈ కేసులకు సంబంధించి మార్చి 31 లోగా నివేదికలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని ఆదేశించారు. అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించి(17 )కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటికి సంబంధించిన నివేదికలు పంపించాలని కోరగా, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ 12 కేసులకు ఇదివరకు నివేదికలు పంపించామని, 5 కేసులకు సంబంధించి నివేదికలు పెండింగ్ లో ఉన్నాయని, కమిషన్ ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలో నివేదికలు పంపిస్తామన్నారు. 37 కేసులలో చార్జి సీటు ఇంకా దాఖలు చేయలేదని చార్జెస్ షీట్ సకాలంలో దాఖలు చేయకపోతే లబ్ధిదారులు నష్టపోవాల్సి వస్తుందని, అందువల్ల ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగిన కేసులలో తక్షణమే చార్జి సీట్లు దాఖలు చేయాలని చైర్మన్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే పరిహారం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. జిల్లాలో కొన్ని ప్రాంతాలలో దేవాలయ ప్రవేశం, అంటరానితనం, ఎస్సీ, ఎస్టీలపై దాడుల వంటి తమ దృష్టికి వచ్చాయని, వీటన్నిటి నివారణకు గాను ప్రతి నెల చివరన గ్రామాలలో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఇందుకుగాను సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్లు, తహసిల్దారులు సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ఏ నెలలో, ఏ గ్రామంలో సివిల్ రైట్స్ డే చేసే విషయాలను స్పష్టంగా తెలియజేయాలని, సివిల్ రైట్స్ డే లను మొక్కుబడిగా కాకుండా గ్రామం మధ్యలో నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మినిట్స్ రికార్డ్ చేయాలని చెప్పారు. అలాగే జిల్లా స్థాయి ఎస్ సి,ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నిర్వహించే విషయాన్ని వారం రోజుల ముందే కమిషన్ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తాను కానీ, లేదా సభ్యులు కానీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీల సమావేశాలకు హాజరవుతామని స్పష్టం చేశారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ఏర్పాటులో ఎస్సీ, ఎస్టీలను ప్రోత్సహించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు విషయంలో ఎవరైనా లక్ష్మణ రేఖ దాటినట్లయితే చర్యలు తప్పవని, ఎంపీ నిధులు, సి డి పి తదితర అన్ని నిధులలో ఎస్సీ, ఎస్టీలకు దక్కాల్సిన వాటాను తప్పనిసరిగా అందేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీల నిధులు ఇతర పనులకు వాడినట్లయితే కమిషన్ తరపున చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బిల పనుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీకి సంబంధించిన నిధుల వినియోగంలో తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీల టు చెందాల్సిన నిధులు వారికే వినియోగించాలని, మార్చి 31 లోగా ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనులను వేగవంతం చేసి ఎస్సీ, ఎస్టీలు లబ్ధి పొందేలా చూడాలన్నారు. వివిధ శాఖలలో ఎస్సీ, ఎస్టీల ప్రమోషన్ల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లపై దాడులకు సంబంధించిన కేసుల వివరాలను కూలంకషంగా వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించిన వివరాలను తెలియజేసారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి, పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు జిల్లాలో ఎస్ సి విద్యార్థులకు అమలు చేస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ పాఠశాలలు, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పై వివరించగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ గిరిజనులకు సంబంధించిన పాఠశాలలు, ప్రీ,పోస్ట్, మెట్రిక్ పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు,గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై తెలియజేశారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 200 పైగా కులాంతర వివాహాలు జరిగాయని, కులాంతర వివాహం చేసుకున్న వారికి నిధులు కేటించాల్సి ఉందని, ఇటీవల ప్రణయ్ హత్య కేసులో వాదించిన అడ్వకేట్ దర్శనం నరసింహ కు శాశ్వతంగా గార్డును కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ జూనియర్ అడ్వకేట్ లకు ఉపకార వేతనాలు కల్పించాలని, మున్సిపల్ స్టాండింగ్ కమిటీలో ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో బాధితులకు సరైన న్యాయం చేయాలని, దాడుల కేసులో నష్టపరిహారంతోపాటు, సరైన విచారణ జరిపించి శిక్ష పడేలా చూడాలని కోరారు. మరో సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తున్న నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని, అలాగే ప్రమోషన్లలో రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశానికి హాజరైన దళిత సంఘాల ప్రతినిధులు శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ విద్యానిధి, హాస్టల్ లపై సమీక్ష నిర్వహించాలని, జిల్లాలో కుల దురహంకార హత్యలు పెరుగుతున్నాయని, ప్రతినెల సివిల్ రైట్స్ నిర్వహిస్తే ఖచ్చితంగా ఇవి తగ్గుతాయని, కులాంతర వివాహం చేసుకున్న వారికి ఔట్సోర్సింగ్ లో ఉద్యోగాలు కల్పించాలని కోరారు. దళిత సంఘం ప్రతినిధి నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ భవనాల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల సద్వినియోగం, ప్రమోషన్లలో ఆర్ ఓ ఆర్ అమలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకం, తదితర అంశాలపై మాట్లాడారు. లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సక్ర నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వైటీసీ కేంద్రాలను పున ప్రారంభించాలని, హాస్టల్లో మెనూ తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, మాడానిధులు మంజూరు చేయాలని కోరారు. మరో ప్రతినిధి మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ఏర్పాటులో ప్రాతినిధ్యం కల్పించాలని, గురుకుల పాఠశాలల్లో మేను అమలు కావటం లేదని, తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఎసిపి మౌనిక, ఆర్డీవోలు, డిఎస్పీలు, జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్ సంబంధించిన అఖిల తదితరులు హాజరయ్యారు. అనంతరం ప్రణయ్ హత్య కేసులో వాదనలను వినిపించి దోషులకు పడేలా చేసిన అడ్వకేట్ దర్శనం నర్సింహను ఈ సందర్భంగా చైర్మన్, సభ్యులు, జిల్లా కలెక్టర్,ఎస్ పి లను సన్మానించారు.

# నిబంధనలు పాటించని ఆసుపత్రుల పై కఠిన చర్యలు

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు**



వరంగల్, మార్చి 11(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ తన బృందం చే ఒక ప్రైవేట్ హాస్పిటల్లో సంభవించిన మాతృ మరణముల గురించి తెలుసుకొని వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి ఒక ఎక్స్పర్ట్ కమిటీని నియమిస్తున్నామని తెలిపినారు ఎక్స్పర్ట్ కమిటీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు అదేవిధంగా ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ అపోలో ఎన్ఎస్ఆర్ వైస్ హాస్పిటల్ లలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగినది అనంతరం మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు క్లినిక్కులు, పోలీక్లినిక్కులు, హాస్పిటల్స్ నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు.

జిల్లాలోని అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు, ల్యాబ్ లు, హాస్పిటల్స్, వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, నేత్ర క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే జిల్లాలోని ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని హాస్పిటల్స్, క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ, సీస్ చేయటము మరియు అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రలపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలిపారు. ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైదులు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని అయన తెలిపారు

ప్రతి వైద్యుడు కూడా "ప్రిస్క్రిప్షన్ క్లియర్గా" మాత్రమే వ్రయాలని కోరారు.

ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హోమ్, హాస్పిటల్స్ మరియు ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి, వారి ఇంస్టిట్యూట్స్లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు.

ప్రతి హాస్పిటల్, నర్సింగ్ హోమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్టు అయన హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్రంలో సిజేరియన్ ఎక్కువగా ఉంది కాబట్టి తప్పనిసరిగా ఇండికేషన్ఉన్న కేసులకు మాత్రమే సి–సెక్షన్ కాన్పులు చేయాలి. అనవసరంగా ఇండికేషన కాకుండా సి–సెక్షన్ కాన్పులు చేస్తే వైద్య అధికారులు కేసు ఆడిట్ చేసి అనవసరంగా సి సెక్షన్ చేసిన హాస్పిటల్స్ పై చర్యలు తీసుకుంటారు మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎంపీపీ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబండలంకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షలో అబార్షన్స్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్స్ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల చేసిన అబార్షన్స్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో అందించాలని కోరారు.

గైనకాలజిస్టులు ఏఆర్టి సరోగసి లెవెల్ వన్ లెవల్ టు, రిజిస్ట్రేషన్లు కలిగిఉన్న వారు మాత్రమే %×ఎఖీ% సెంటర్లు న డ ు వ ్ు కో వ డా ని కి నడుపుకోవడానికి అర్హులని తెలిపినారు అర్హులు . మా ప్రత్యేక తనిఖీ బృందాలు లోపాలను గుర్తించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు

వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు

జిల్లాలో తనికీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆస్పత్రులు, తనికీ చేస్తుంటాయని, తనికీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబందించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు చూపించవలెనని కోరారు. ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి ఆక్ట్ [redacted]

# అనాదలైన పిల్లలకు 3 నెలల సరుకులు, ఆర్థిక సహాయం చేసిన బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు



గద్వాల మార్చి 11 (వుదయం ప్రతినిధి)నిరుపేద కుటుంబానికి దాతల సహకారంతో మూడు నెలలకు సరిపడా కిరాణం సరుకులు, 15,500 నగదును మానవసేవయే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు అందజేశారు. రిపోర్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎవరికైనా కష్టం వచ్చిందని తెలిసినా, సమాచారం అందించిన సమాచారం తెలుసుకున్న వెనువెంటనే తను సొంతంగా ఏర్పాటు చేసుకున్న మానవసేవే మాధవసేవ గ్రూప్ నుంచి, సోషల్ మీడియా తరపున ఆపద వచ్చిన ఆ కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని తెలియపరుస్తూ

జిల్లాలో ఉన్న ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన ఈ గ్రూపులో తమ కష్టాలను, ఇబ్బందులను తెలియపరిస్తే వెంటనే స్పందిస్తూ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ రావడం జరుగుతుందని తెలిపారు.

దాతల సహకారంతో ఆయా కుటుంబాలకు ఏర్పడిన ఇబ్బందులను తీర్చుటకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఇప్పటికే దాదాపుగా 10 కుటుంబాలను హక్కున చేర్చుకొని వారికి దాతలు అందించినటువంటి ఆర్థిక సహాయం అందిచారు. వారిలో మనోధైర్యాన్ని నింపుతూ, ముందుకు వెళుతున్నానని తెలిపారు. ఇదే సందర్భంలో జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్లు మండలం, చర్ల గార్లపాడు గ్రామానికి చెందిన ఒక మహిళ ఆర్టిక ఇబ్బందుల కారణంగా అకాల మరణం చెందడం, పిల్లల తండ్రి మానసిక ఒత్తిడికి లోనై ధైర్యం చెప్పేవారు లేక ఇతరులను సహాయము కోరలేక పురుగుల మందు తాగి తేది 28:02:2025 న పురుగుల మందు సేవించి చనిపోవడం జరిగింది. దీంతో వారికి ఉన్న ముగ్గురు పిల్లలు దిక్కుతోచనే పరిస్థితిలో అనాథలుగా మిగిలిపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు తనవంతుగా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకునీ దీంతో తను ఏర్పాటు చేసుకున్న గ్రూపులో ఈ విషయాన్ని తెలియపరి, ఇందుకు దాతలు కూడా తమవంతుగా సహకారం అందించారు. దాతల సహకారంతో మూడు నెలల కు సరిపడ నిత్యవసర వస్తువులు, అలాగే 15,500 రూపాయలు దాతల సహకారంతో అందించిన ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. దాతలు అందించిన ఇంటికి సరిపడా సరుకులు దాతలు అందించిన ఆర్థిక సహాయాన్ని మంగళవారం రోజు ఉదయం మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలోని వారి స్వగృహం దగ్గర పెద్దల సమక్షంలో కుటుంబానికి అందించడం జరిగిందని %దీ=ఖ% న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రిపోర్టర్ రామాంజనేయులు తో పాటు మల్దకల్ మండలం ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ, ఆర్థిక సహాయం అందించిన దాత ఫోటోగ్రాఫర్ శేఖర్, బాల రంగడు తదితరులు ఉన్నారు.

**కుటుంబాన్ని ఆదుకున్న పూర్వపు విద్యార్థులు**

తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథలుగా మిగిలిన ముగ్గురు చిన్నారులను మల్దకల్ మండల కేంద్రానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ పూర్వపు విద్యార్థుల అందరి సహాయ సహకారంతో 48,000/- రూపాయలను ఆ కుటుంబానికి అందించినట్లు మానవసేవయే మాధవసేవ గ్రూప్ ద్వారా తెలియపరచడం జరిగింది. అనాథలుగా మిగిలిన ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులకు న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీనియర్ సిటీజన్స్ సమస్యలు సీఎం దృష్టికి...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

[redacted] అధ్యక్షులు పి నర్సింహారావు ఆధ్వర్యంలో [redacted] నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం [redacted] అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ [redacted] కలిసి తమ అసోసియేషన్ డిమాండ్లతో [redacted] న్స్ కోసం ప్రత్యేకంగా సంక్షేమ శాఖ [redacted] కరాల ప్రభుత్వ స్థలం నిర్మాణం కోసం [redacted] త్వ ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రభుత్వం ఉ [redacted] తదితర డిమాండ్లను ఆ వినతిపత్రంలో [redacted] ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి ఎండి [redacted]

# యాదవుల చైతన్యానికి కృషి చేద్దాం...

**యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గనవేని మల్లేష్ యాదవ్**



కోరుట్ల మార్చి 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో యాదవులను చైతన్య పరచడానికి నిరంతరం కృషి చేద్దామని అందుకు యాదవ విద్యా వంతులు మేధావులు ముందుకు రావాలని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో గ్రామ యాదవ సంఘ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్బంగా యాదవవుల సమస్యల పరిష్కారం హక్కుల సాధన సభ్యత్వాల ద్వారా సంఘ బలోపేతం గురించి చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు అనంతరం సంఘ సభ్యులు మొత్తం 42 మంది సభ్యత్వం తీసుకోగా యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా ముఖ్య సలహాదారుడు తొట్ల చిన్నయ్య యాదవ్ ఇంచార్జీలు ముక్కెర నడిపి లింబాద్రి యాదవ్ అరికంటి సాగర్ యాదవ్ లతో కలిసి సభ్యత్వ రసీదులను అందించిన జిల్లా అధ్యక్షులు గనవేని మల్లేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులుముక్కెర గంగాధర్ యాదవ్ ముక్కెర నర్సయ్య యాదవ్ దండికే గంగాధర్ యాదవ్ పాశం రాములు యాదవ్ పంతంగి రాజేందర్ యాదవ్ పంతంగి కళ్యాణి యాదవ్ ముక్కెర హారిక యాదవ్ ముక్కెర వందన యాదవ్ అంగ నడిపిరాజు యాదవ్ కిషన్ రావ్ పల్లె మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రౌడీ షీటర్ ముఠా అరెస్ట్...

**నిందితుల నుండి 80 వేల రూపాయల నగదు రెండు సెల్ ఫోన్లో స్వాధీనం...**

**వివరాలు వెల్లడించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి**



మెట్ పల్లి మార్చి 11 (వుదయం విలేఖరి) ప్రభుత్వ అధికారులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన రౌడీ షీటర్ ముఠాను మంగళవారం అరెస్టు చేశారు ఈ సందర్భంగా మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మెట్పల్లి పరిసర ప్రాంతాలలో గత కొంతకాలం నుండి అక్రమ ఇసుక మొరం రవాణా భూమి సెటిల్మెంట్ తందాలు చేస్తూ వారి అక్రమాలపై ఎదురు తిరిగిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతూ అమాయక ప్రజలు వ్యాపారులు ప్రభుత్వ అధికారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు ముఠాను అరెస్టు చేసినట్లు సీఎం నిరంజన్ రెడ్డి ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఏ అనిల్ తెలిపారు అరెస్ట్ అయిన వారిలో మెట్పల్లి మండలం రాజేశ్వరరావు పేట గ్రామానికి చెందిన రేంజర్ల అజయ్ (31) మెట్పల్లి మండలం ఇంద్రనగర్ కు చెందిన బత్తుల భరత్ (36) మెట్పల్లి మండలం దుబ్బవాడకు చెందిన జెట్టి లక్ష్మణ్ (33) నిందితుడు ఒక ముఠాగా ఏర్పడి గత కొంతకాలం నుండి అక్రమ ఇసుక మొరం రవాణా చేస్తూ సెటిల్మెంట్ దంతాలు చేస్తూ అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవారు ఎవరైనా వారి మాట వినకపోతే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించేవారు ఈ విధంగా వచ్చిన డబ్బులను పంచుకొని ఖర్చు చేసుకునేవారు ముఖ్యంగా భక్తుల భరత్ అనే వ్యక్తి గతంలో వివిధ నేరాలకు పాల్పడగా అతనిపై మెట్పల్లి పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కలదు ఇతర కేసులలో నిందితుడిగా ఉన్నారు తేదీ 12 2 2025న రెంజర్ల అజయ్ రాజేశ్వరరావు పేటలో అక్రమం రవాణా చేస్తుండగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈఈ లక్కంపల్లి అరుణోదయకుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ నస్మాయ్యలు అడ్డుకున్నారు వెంటనే ఈ విషయాన్ని ఎన్నం రమేష్ కు ఫోన్ ద్వారా తెలియజేయగా రమేష్ అక్కడికి వచ్చి డిఈఈ అరుణోదయ కుమారుని దూషించారు అక్రమ రవాణాను అడ్డుకుంటే డిఈఈ అరుణోదయ కుమార్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని నరేష్ బెదిరించడంతో డిఈఈ అరుణోదయకుమార్ భయపడి అక్కడ నుండి వెళ్లిపోయారు ఆ తర్వాత బత్తుల భరత్ డిఈఈ అరుణోదయకుమార్ కు ఫోన్ చేసి కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని చంపుతామని బెదిరించి కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు తేదీ 15 200025న జట్టి లక్ష్మణ్ కూడా డిఈఈ అరుణోదయ కుమార్ కు ఫోన్ చేసి వెంకటరావుపేట గుట్ట వద్దకు వచ్చి మాట్లాడాలని సమస్య పరిష్కరించుకోవాలని లేకపోతే చంపుతామని బెదిరించారు దీంతో భయపడిన డిఈఈ అరుణోదయ కుమార్ బత్తుల భరత్ కు ఫోన్ ద్వారా రెండుసార్లు మొత్తం లక్ష పదివేలు పంపించారు 40 వేలు నగదు రూపంలో జెట్టి లక్ష్మణ్ కు ఇచ్చారు ఆ తర్వాత తరచూ వారు డిఈఈ అరుణోదయకుమార్ కు ఫోన్ చేసి మిగతా 1,50,000 ఇవ్వాలని లేకపోతే చంపుతామని బెదిరింపులకు పాల్పడగా వారి వేధింపులు తట్టుకోలేక డీఈఈ అరుణోదయ్ కుమార్ తేదీ 6 3 2025న ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు తేదీ పది మూడు 2025 రాత్రి ముగ్గురు నిందితులైన అజయ్ భరత్ లక్ష్మణ్ లు గండి హనుమాన్ టెంపుల్ సమీపంలో మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ నిరంజన్ రెడ్డి ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ వాహన తనిఖీ చేస్తుండగా పట్టుకొని వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు 80000 నగదును స్వాధీన పరచుకొని తదుపరి విచారణ నిమిత్తం కోర్టులో హాజరు పరిచయం అయినది పరారీలో ఉన్న మరో నిందితుడు ఎన్నో రమేష్ ను అతి త్వరలోనే పట్టుకొని కోట్లు హాజరు పరుస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు మెట్పల్లి సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక మొరం రవాణా భూముల సెటిల్మెంట్ దందాలకు పాల్పడి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరంగా కట్టిన చర్యలు తీసుకోబడతాయని అట్టి నేరస్తులపై పిడి యాక్ట్ విధించబడుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**పల్లె దవాఖాన అధునపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణి చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల మార్చి 11 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు మంగళవారం కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో పల్లె దవఖాన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి గంభీర్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ బి ఎస్ కే వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ లో భాగంగా విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కంటి అద్దాలను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు రాష్ట్రంలో ఇప్పటికే 55 ఇంటిగ్రేటెడ్ నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు రాష్ట్రంలోని ఎస్సి ఎస్టీ బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు విద్య వైద్యం ఆరోగ్యపరంగా పేద ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నమని అందులో భాగంగా నూతనంగా పల్లె దవఖాన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు రాళ్లవాగు ప్రాజెక్టు ద్వారా కథలాపూర్ మండల రైతాంగానికి సాగునీరు అందించడానికి చెడిపోయిన కాలువల నిర్మాణం కొనసాగుతుందని పేర్కొన్నారు పాఠశాలల్లో విద్యార్థుల యోగ క్షేమాలు చూసుకొనే బాధ్యత ప్రభుత్వానిదేదని రానున్న పదవ తరగతి పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు

అదునపు తరగతి గది, బాత్రూంలో నిర్మాణానికి హామీ తండ్రియాల మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యాలు అదనపు తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తండ్రియాలలో ఐదు లక్షలతో టాయిలెట్ల నిర్మాణం 15 లక్షలతో అదనపు తరగతి గది గంభీర్ పూర్ ఒక బ్లాక్ టాయిలెట్స్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు వీలైనంత త్వరగా నిర్మాణం చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు

పలు దేవాలయాలు సందర్శన కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని తక్కలపల్లి గ్రామంలో ఆండాల్ సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో.. సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కు ఆర్థిక సహాయం అందజేత.



కరీంనగర్, 11 మార్చి (వుదయం బ్యూరో): పెద్దపల్లి జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ను సోమవారం తన స్వగ్రామమైన కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్ పల్లి గ్రామంలో పరామర్శించారు. రాజశేఖర్ జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కుడికాలు కోల్పోవడం జరిగింది. జిల్లా అధికారులు రాజశేఖర్ ప్రమాదం గురించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. రాజశేఖర్ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. మనో ధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా రూ. 50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు, జిల్లా మార్కెటింగ్ అధికారి పడిగల ప్రవీణ్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి లు అందజేశారు.

# ఏడాదిలోనే అన్ని రంగాల్లో విఫలం చెందింది రేవంత్ ప్రభుత్వం

**రేవంత్ కు ఢిల్లీ , మోడీ జపం లేనిదే నిద్ర రావడం లేదు**

**ఆయుష్మాన్ భారత్ అమలు చేయడం లేదు**

**ముసలి వారి ఉసురు తగలడం ఖాయం**

**మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**




హైదరాబాద్ మార్చి 11 ( )బీ ఏడాదిలో అన్ని రంగాల్లో రేవంత్ ప్రభుత్వం విఫలం చెందినదన మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విమరశివంచారు. దీనితో ఆయనకు ఢిల్లీ , మోడీ జపం లేనిదే నిద్ర రావడం లేదన్ ఎద్దేవా చేశారు. మంగలవారం నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం భాష రేవంత్ సీఎం హెూదాలో మాట్లాడినట్టు లేదన్నారు. రేవంత్ ది 5డి పాలన (1 డైవర్షన్, 2 డెమాల్యుయేషన్, 3 డిస్ట్రక్షన్, 4 డిసివింగ్, 5 ఢిల్లీ బ్లేమ్) కొనసాగిస్తున్నారన్నారు. గేమ్సి సిఎం గా రేవంత్ ప్రమాణం చేసి 420 రోజులైంది ఇందులో 40 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రేఢిల్లీలోనే సెక్రటేరియట్ పెట్టుకోవాలన్నారు. రేవంత్ తెలంగాణ కు సీఎం ? ఢిల్లీ కి సీఎం? అని బూర ప్రశ్నించారు. రేవంత్ పై అపనమ్మకంతో ఉన్న కాంగ్రెస్ కాంగ్రెస్ రేవంత్ ను నమ్మట్లేదు ...రేవంత్ కాంగ్రెస్ ను నమ్మట్లేదు రేవంత్ కాంగ్రెస్ ల మధ్య మధ్య బంధం టామ్ అండ్ జెర్రీ %వీశ్రీ౩% లుగా మీనాక్షి నటరాజన్ ఇచ్చిన లిస్ట్ ఫైనల్ అయ్యిందన్నారు. రియల్ ఎస్టేట్ కోమాలో ఉంది.. రేవంత్ డి పాలన వదిలేసి %౩ ( ౩తీవ౧అఎఅశ్రీ- ఱఎ, ౩శీ-శీజూవతీఖఅజవ, ౩శీశ్రీశ్రీఋ౩శీతీఖఅశీఅ, ౩తీమ్ఖఅజఱఎ, ౩శీఎజూఋ౬ఖఅశీఅ%) ఫార్ములాతో పాలన ప్రారంభించాలని సూచించారు. సపట్లు కొట్టేవారిని పక్కన పెట్టు సలహాలు ఇచ్చేవారిని పెట్టుకోవాలన్నారు. రేవంత్ తో చర్చకు కిషన్ రెడ్డి అవసరం లేదు ....బూర నర్సయ్య గౌడ్ చాలు ఆయుష్మాన్ భారత్ అమలు చేయడం లేదు రేవంత్ కు ముసలి వారి ఉసురు తగలడం ఖాయం కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎన్నో ప్రాజెక్టు లు వచ్చాయి. సైన్స్ సిటీ, టెక్స్ టైల్ పార్క్ వంటి కిషన్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చారు అని అన్నారు...

# తెలంగాణ బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణకు 10% నిధులు కేటాయించాలి

**నిధుల పర్యవేక్షణ కోసం 'గ్రీన్ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలి**

**నిధులను ప్రకృతి విపత్తుల నియంత్రణ, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు కోసం, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ కోసం వినియోగించాలి.**

హైదరాబాద్ మార్చి 11 ( )బీ:తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఈనెల 12నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు బడ్జెట్‌లో కనీసం 10% నిధులు కేటాయించాలని, ఈ నిధుల వినియోగానికి ఒక ప్రత్యేక 'గ్రీన్ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ (%జూూఅజ%)" వ్యవస్థాపక అధ్యక్షులు %ూజ౧% రంగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఆదివారం ఆయన మీడియా తో మాట్లాడుతూ. ..ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమతుల్యత కోల్పోవడం వల్ల అనేక ప్రకృతి విపత్తులు మానవజాతిని కుదిపేస్తున్నాయి. భారీ వర్షపాతం, ఆకస్మిక వడగండ్లు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అరణ్య సంహారం, కాలుష్యం వంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. విభిన్న రంగాల నుంచి ప్రకృతికి నష్టం జరుగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి ఏక గవాక్ష పద్ధతిలా ఈ గ్రీన్ కార్పొరేషన్ ఉపయోగడుతుందని రంగయ్య పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం మాత్రమే కాకుండా, ఆ నిధులను సమర్థంగా వినియోగించేందుకు గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, ఈ కార్పొరేషన్ మానిటరింగ్ తో నిధులను తగిన ప్రదేశాల్లో ఖర్చు చేయవచ్చన్నారు. తరిగిపోతున్న అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు, ఇబ్బంది పెడుతున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు, పారిశుధ్య ప్రాజెక్టులను అమలు చేయడానికి ఈ నిధులను వినియోగించాలి, ప్రత్యేక హరిత ప్రాజెక్టుల రూపకల్పనతో నగరాలు, పట్టణాల్లో హరిత కవరేజీ పెంచేందుకు ఈ నిధులతో 'గ్రీన్ బెల్ట్' ప్రాజెక్టులు చేపట్టాలని కోరారు. బడ్జెట్లో నిధులు కేటాయించి పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రభుత్వం చిత్త శుద్ధి చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంగా పదే పదే చెబుతున్న సర్కారు ప్రజా భవిష్యత్,

మనుగడలో కీలకమైన పర్యావరణానికి ఆ మేరకు నిధులు కేటాయించడం కనీసధర్మమని రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఆ కేటాయింపులు మిగతా రాష్ట్రాలకు మార్గదర్శిగా ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# పొగ తాగడంతో మసకబారుతున్న బతుకులు

అత్యధిక మరణాలకు కారణంగా నిలుస్తున్న పొగ తాగడమనే దులవాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట 12 మార్చిన "నేషనల్ నో స్మోకింగ్ డే" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఊపిరితిత్తులకు సంబంధించిన ప్రాణాంతక వ్యాధులు, శరీరంలో ప్రాణ వాయువు మోతాదులు తగ్గడం, బిపీ/స్ట్రోక్ లాంటి హృద్రోగాలకు దారి తీస్తున్న పొగ తాగడమనే దురలవాటు బారిన పడిన మిలియన్ల ప్రజలు మరణం అంచున తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకోవడం, కుటుంబాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం, కుటుంబ సభ్యులు అనాధలుగా మారడం లాంటి ప్రతికూలతలు పొగరాయుళ్లను వెంటాడుతున్నాయి. పొగ తాగడాన్ని క్రమంగా తగ్గించడంతో ఫలితంగా సత్వరమే బిపీ, ఊపిరితిత్తులు, గుండె స్పందనలు మెరుగవుతాయి. పొగ మానేస్తే శరీరంలో ప్రమాదకర కార్బన్ మోనాక్సైడ్ పరిమాణం తగ్గుతూ ఆరోగ్య పునరుద్ధరణకు బాటలు పడతాయి. సిగరెట్లు కాల్చడంతో వేల సంఖ్యలో రసాయనాలు విడుదల అయినప్పటికీ అందులో 70 వరకు ప్రమాదకర రసాయనాలు (కర్బన రసాయనాలు, క్యాన్సర్ కారకాలు, లోహాలు, వాయువులు, నికోటిన్, తార్ లాంటివి) ప్రాణాంతకమైనవి ఉన్నట్లు గుర్తించారు.

నేషనల్ నో స్మోకింగ్ డే-2025 :

పొగ తాగడమనే దురలవాటు తీవ్ర ప్రభావాలను దృష్టిలో పెట్టుకొన్న ప్రపంచ పౌర సమాజం 1984 నుంచి ప్రతి ఏట 2వ బుధవారం రోజున విశ్వవ్యాప్తంగా "నేషనల్ నో స్మోకింగ్ డే" పాటించడం కొనసాగుతున్నది. పొగను వదిలితే ఆరోగ్యం మెరుగవుతుందనే నినాదాన్ని క్రిందటి స్థాయి వరకు ప్రచారం చేయడం నేటి అవసరంగా భావించాలి. ప్రత్యక్షంగా పొగ తాగడంతో పాటు పొగరాయుళ్లతో పాటు వారు వదిలే పొగను పీల్చే సెకండ్ హాండ్ స్మోకర్స్ కూడా పొగ తాగినట్లుగా, అనారోగ్యం పాలు అవుతారని భావించాలి. పొగ తాగడం ప్రాణాంతకం కావడంతో బహిరంగ ప్రదేశాల్లో స్మోకింగ్ నిషేధం విధించబడడం సముచిత నిర్ణయంగా కొనియాడాలి. పొగ తాగడంవల్ల ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ సంభావ్యత పెరుగుతుందని పొగరాయుళ్లు గమనించాలి. పొగ తాగడం వల్ల జీర్ణనాళం, మూత్రపిండాలు, కాలేయం, యూరినరీ బ్లాడర్ లాంటి ప్రధాన అవయవాలు కూడా దెబ్బతినడం ఖాయమని తేలింది.

విజ్ఞప్తులను విందాం – నో స్మోకింగ్‌ను అమలు చేద్దాం:

2025 నేషనల్ నో స్మోకింగ్ డే ఇతివృత్తంగా "అన్‌మాస్కింగ్ ది అప్పీల్" లేదా "విజ్ఞప్తులను విందాం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. పొగ తాగడమనే దురలవాటు వల్ల వ్యక్తి జీవితకాలం కనీసం 10 ఏండ్లు తగ్గుతుందని తేలడం ప్రమాద హెచ్చరికగా భావించాలి. స్టైల్‌గా పొగ పీల్చడం వల్ల అనారోగ్యాలు, ఆర్థిక భారం, ఆసుపత్రి బిల్లులు, సమాజంలో చెడు పేరు, కుటుంబాల్లో చీకట్లతో పాటు చివరికి అకాల మరణం లాంటివి ఉచితంగా వస్తాయని పొగరాయుళ్లు బుద్ధి తెచ్చుకోవాలి. పొగ తాగడం వల్ల చికాకు లేదా ఇర్రిటేషన్, పొగ పట్ల తీవ్రమైన కోరిక, చంచలత్వం, నిద్రలేమి లాంటి రోగ లక్షణాలు బయట పడడం, తర్వాత తీవ్రమైన ఊపిరితిత్తులు, హృద్రోగాలు, శ్వాస క్రియ రోగాలకు దారి తీస్తుంది.

"పొగకు స్వస్తి పలుకుదాం – కొత్త జీవితాలను ప్రారంభిద్దాం" అంటూ శారీరక మానసిక ఆరోగ్యాలను ఆహ్వానిస్తూ, తన కోసమే కాదు తనను నమ్మిన వారి కోసం ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుందాం. మన ప్రాణాలు తీయక ముందే మనమే పొగకు విడాకులిద్దాం. పొగకు లొంగకుండా మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. పొగ దురలవాటు డబ్బుతో ముడిపడింది కాదని, కుటుంబ జీవితాలతో సంబంధాన్ని పెనవేసుకుందని తెలుసుకోవాలి. పొగను వదిలితే నీ ఆరోగ్యంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని మరువరాదు. తమ బతుకులు పొగసూరక ముందే బుద్ధి తెచ్చుకొని పొగకు 'నో' చెబుదాం, ఆరోగ్యకర జీవితానికి 'ఎస్' చెబుదాం.

# మహిళలపై దాడులను అప్పడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి

నారాయణపేట టౌన్ మార్చ్ 11(వుదయం ప్రతినిధి)మహిళలపై జరుగుతున్న దాడులను ఆపడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత విమర్శించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు .మహిళలపై హింస,దాడులు ,అత్యాచారాలు ,హత్యలు పెరిగిపోతున్నాయని నేరస్తులకు కఠిన శిక్షలు వేయడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో సహకరించడం లేదని విమర్శించారు .మణిపూర్ లో మహిళను వివస్త్రాలను చేసి రోడ్డుపై ఊరేగించారని సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించడం లేదని విమర్శించారు . బాలికలకు ఉచిత విద్యా ఉచిత వైద్యం అందించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు .అంగన్వాడీ, ఆశా, ఉపాధి కూలీ తదితర శ్రామిక మహిళలకు శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని విమర్శించారు. మహిళా సాధికారత సమానత్వం అందించాలని డిమాండ్ చేశారు పురుషుడితో సమానంగా మహిళను ఎదిగేందుకు ఈ సమాజం, ప్రభుత్వాలు సహకరించాలని కోరారు .మహిళను తక్కువ చేసి చూసే వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉన్నదని అన్నారు .మహిళ ఒంటరిగా తన పని తాను చేసుకుని క్షేమంగా తిరిగి ఇంటికి చేరుకొని పరిస్థితులు ఇంకా లేవని ఆవేదన వ్యక్తం చేశారు

ఈ సదస్సుకు మహిళా సంఘం జిల్లా నాయకురాలు సమీనా అధ్యక్షత వహించగా మహిళా సంఘం నేతలు గుండెగారి రాజేశ్వరి బాలమణి అమృతమ్మ ప్రజా సంఘాల నాయకులు వెంకట్రామిరెడ్డి, గోపాల్,బాల్ రాం , అంజిలయ్య గౌడ్, చంద్ర శేఖర్ సార్ కాశప్ప,నరహరి పవన్,తదితరులు మాట్లాడారు. ఈ సదస్సులో మహిళా సంఘం నాయకులు దానమ్మ, లలితమ్మ కృష్ణవేణి ,కవిత , ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు .